# మాటదక్కించిన మిత్రుడు

ఈశు, వాసు ఒకటే క్లాసు- ఒకటే డివిజన్ కూడ వాసు ఒక మంచి డిక్షనరీ కొనుక్కున్నాడు దాన్ని చూచినప్పటినుంచి ఎలాగైనా కాజేయాలని ఈశుకు దుర్బుద్ధి పుట్టింది కాని ఎప్పుడూ వీలు దొరకలేదు

ఒకనాడు వాసు నాన్నగారు ఏదో పనిమీద ఊరికి వెళ్లారు వాసు తల్లి జయమ్మగారు రాత్రిపూట భోజనం చేసినతరువాత చల్లగాలికి ఆరుబయట పడుకొన్నారు వాసు నిద్రపట్టక శివాలయంలో భజన జరుగుతుంటే చూడటానికి వెళ్లాడు జయమ్మగారు తలుపు తాళం వెయ్యలేదు కొంచెంసేపుండి వెయ్యవచ్చుకదా అని బద్ధకించారు పడుకున్న మరుక్షణం ఆమెకు నిద్ర పట్టేసింది గాలికి దగ్గరగా వేసిన తలుపు తెరుచుకున్నది ఈ సమయానికి ఈశు భోజనంచేసి సరదాగా వాసు ఇంటికేసి వచ్చాడు తలుపు తీసి ఉండటం చూసి డిక్షనరీ కొట్టెయ్యాలని అనుకున్నాడు అంతగా జయమ్మగారు లేచి అడిగితే, వాసు లోపల ఉన్నాడేమో చూడటానికి వెళ్లానని చెప్పవచ్చునుగా!

ఈశు మెల్లగా ఇంటిలోనికి ప్రవేశించాడు ఆ ఇంటిలో బంగారపు నగలు, డబ్బు ఎక్కడ ఉంటాయో ఈశుకి తెలుసు ఆపెట్టె చూసేసరికి ఈశుకి మనస్సు చెదరిపోయింది డిక్షనరీమాట మరచిపోయాడు ఆ డబ్బు తీసికొని పోదామనుకుంటున్నాడు

వాసు ఇంటికి వచ్చి "అమ్మకి ఏమీ జాగ్రత్తలేదు తలుపైనా వేసుకోలేదు" అంటూ మెల్లిగా తలుపు తాళంవేసి, పండుకున్నాడు

ఈ మాటలు విని ఈశుకు హడలెత్తింది మెల్లగా తలుపుదగ్గరకు వచ్చి తలుపు లాగాడు తాళం వేసి ఉన్నది ఎటుపోవటానికి దారిలేదు

## ఇందన కొండలరావు

ఇంక లాభం లేదనుకొని ఈశు ఇంట్లో ఉన్న ధాన్యపు గాదెలో దాక్కుంటే, సమయము వచ్చినప్పుడు తప్పించుకొనిపోవచ్చుననుకున్నాడు

"ఎంత కర్మ పట్టిందిరా దేవుడా!" అనుకుంటూ ఈశు గాదెలో దిగి కూర్చున్నాడు

తెల్లవారింది తొమ్మిది గంటలైంది అంతవరకూ ఈశుకి పారిపోయేటందుకు అవకాశం దొరకనే లేదు.

వాసు అన్నంతిని, పుస్తకాలు ముందు వేసికొని చదువుకు కూర్చున్నాడు

ఇంతలో జయమ్మగారు "ఒరే వాసు! గాదెలో దిగి ధాన్యం తీయరా బియ్యం నిండుకున్నాయి" అన్నారు వాసు విసుగుకుంటూ పుస్తకాలు సంచిలోపెట్టి, గాదె దగ్గరికి వచ్చాడు

ఈ మాటలు వినగానే గాదెలో కూర్చున్న ఈశుకి ప్రాణాలు పోయినంత పని జరిగింది

వాసు గాదెలోకి దిగాడు 'వాసు చాలా మంచివాడు ఈ ఆపద నుండి ఎలాగైనా కాపాడుతాడని ఈశు ధైర్యం తెచ్చుకున్నాడు

గాదెలో కూర్చున్న ఈశుని చూచి వాసు భయపడి పెద్ద కేక వేయబోయాడు కాని ఈశు మెల్లిగా "ఒరే వాసూ! నేనురా ఈశుని" అన్నాడు అది విని వాసు ఆశ్చర్యపోయి నీవు ఇక్కడకు ఎలా వచ్చావురా ఈశూ?" అని అడిగాడు

ఏమీ దాచకుండా అంతా చెబుతూ "ఒరే వాసు! ఇక్కడ నుండి నన్ను ఎలాగైనా బైటకు చేర్చరా? నాకు బుద్ధి వచ్చింది" అన్నాడు ఈశు దీనంగా

ఈశు మాటలు వినేటప్పటికి వాసుకి జాలి కలిగింది అందుచేత ఈశు మాట దక్కించటానికి వాసు ఉపాయం ఆలోచించాడు గాదెలో నుండి బైటకువచ్చి "అమ్మా నేనొక్కడినే ధాన్యం తీయలేను ఈశుని కూడా కేకవేస్తాను ఇద్దరమూ కలిసి తీస్తాము" అన్నాడు వాసు సరే నంటూ జయమ్మగారు ఇంటిలో పని చేసుకోడానికి వెళ్లారు

వాసు ఈశుని కేకవేసుకు వచ్చి నట్లు నటిస్తూ "ఒరే ఈశూ! మూళ్ళమ్మ ధాన్యం తీయమందిరా, నేనొక్క డను తీయలేను. ఇద్దరము కలసి తీద్దాము. కొంచెం సాయముచేసి పెట్టు. ముందు నువ్వు దిగు." అంటూ గాదెలోనికి దిగిపోయాడు. లోపల ఉన్న ఈశు, వాసుకలసి ధాన్యం తీసి, బైటకు వచ్చేశారు.

తనమాట దక్కించుకొని చిరంజీవులు గారు ఈశు వాసుకి చెయ్యెత్తి దండం పెట్టాడు. ★


